క్లుప్తంగా

ఎన్‌జీబీకాలనీలో వైద్యశిబిరం


రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నల్లగొండ టౌన్‌: సంజీవన్ మెడికేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలోని ఎన్‌జీబీకాలనీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కాలనీవాసులకు బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో సంజీవని మెడికేర్ సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సీహెచ్.పవన్‌కుమార్, డాక్టర్ సీహెచ్ పుల్లారావు, డాక్టర్లు పెరుమాళ్ల వరుణ్‌కుమార్, సోంబాబు, సృజన్‌దోనే, మల్లికార్జున్, అధ్యక్షులు ముస్కు రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పున్నవాసు, పోశం శ్రీశైలం, శ్రీను పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ


ప్రతిభ చూపిన విద్యార్థులతో అసోసియేషన్ సభ్యులు

నకిరేకల్ : జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని ఎస్‌ఆర్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జిల్లా స్థాయి బెల్ట్ ఎగ్జామ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నకిరేకల్, నార్కట్‌పలి, నల్లగొండ ప్రాంతాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు.అసోసియేషన్ నిర్వాహకులు అంతటి సోములుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, సీపీఎం నాయకులు కందాల ప్రమీల, ప్రకాష్‌రావు, వంటిపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేద పరీక్షల్లో చిన్నారి ప్రతిభ


పట్టా అందుకుంటున్న లక్ష్మీ వైష్ణవశర్మ

నకిరేకల్ : తిరుమల తిరుపతిలో నిర్వహించిన వేద పరీక్షల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన సుద్దాల లక్ష్మీవైష్ణవ శర్మ ప్రతిభ చూపాడు. ఆదివారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవాస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన వేద పరీక్షల్లో లక్ష్మీ వైష్ణవి శర్మ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాడు. కంచి స్వామి చేతుల మీదుగా మూలం పట్టా అందుకున్నాడు.

మాజీ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం


జ్ఞాపికలతో మాజీ సర్పంచ్‌లు

మర్రిగూడ: మండలంలోని ఆయా గ్రామాల్లో 2013–18 సంవత్సరాల మధ్యకాలంలో సర్పంచ్‌లుగా పనిచేసిన 16మంది పంచాయతీ మాజీ సర్పంచ్‌లు ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సరళ మైసమ్మ ఆలయం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాజీ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పాముల యాదయ్య, పాశం సురేందర్‌రెడ్డి, దంటు జగదీశ్వర్‌రెడ్డి, మాస నీలిమాచంద్రశేఖర్, అయిలి లక్ష్మీనరసింహా, మునగాల అంతిరెడ్డి, నారోజు కృష్ణమాచారి, లాలునాయక్, పాక నగేష్‌యాదవ్, రాచమల్ల నరేందర్‌రెడ్డి, ఎడ్ల శ్రీరాములు, దేశిడి శ్రీలత సురేందర్‌రెడ్డి, ఊడుగు అంజనమ్మఅంజయ్య, సరితకృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

నకిరేకల్ : వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యసంఘ సంస్కర్త అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆదివారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్ కరుణ, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ప్రతినిధులు గుండా గోపి, ఉప్పల సంతోష్, చందా కృష్ణయ్య, దేవరశెట్టి పురుషోత్తం, వాడకుట శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

నకిరేకల్ : నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో సోమవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతుయని ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు ఆదివారం తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5గంటలకు శ్రీరంగానాథుడిని గోదాదేవి స్మరిస్తూ చేసిన పాశురాలు పఠించి తిరుప్పావై వేడుకలు జరుగుతాయని తెలిపారు.

● ఉత్సవాలకు ముస్తాబు



విద్యుత్ దీపాలంకరణలో నల్లగొండ పట్టణం రామగిరిలోని సీతారామచంద్ర స్వామి ఆలయం


ఆలయంలో కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన పందిళ్లు


విద్యుత్ వెలుగుల్లో వేంకటేశ్వర స్వామి ఆలయం

రెండో భద్రాద్రిగా పేరుగాంచిన నల్లగొండ పట్టణం రామగిరిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ధనుర్మాస ఉత్సవాలకు ముస్తాబైంది. సోమవారం నుంచి ధనుర్మాసం ప్రారంభం కానుండడంతో ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. కల్యాణ మండపం వద్ద పందిళ్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 16 నుంచి జనవరి 13 వరకు ఉత్సవాలు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.
– సాక్షి సాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

సీఎం కప్ క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి

● నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి వెల్లడి

నల్లగొండ టూటౌన్‌: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండలోని అవుట్‌డోర్ స్టేడియంలో క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నర్సిరెడ్డి మాట్లాడుతూ సోమవారం ఉదయం 10.30 గంటలకు క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని, క్రీడాకారులు గంట ముందుగా స్టేడియం చేరుకోవాలని కోరా రు. ప్రతి రోజు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 5వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేయాలని వినతి


ఎమ్మెల్యే వీరేశానికి వినతిపత్రం అందజేస్తున్న వెలిమినేడు మండల సాధన సమితి సభ్యులు

చిట్యాల: వెలిమినేడును నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వెలిమినేడు మండల సాధన సమితి సభ్యులు ఆదివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో వెలిమినేడు మండల సాధన సమితి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నర్సింహ, అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్, ప్రధానకార్యదర్శి కూనురు గణేష్, కోశాధికారి గోలి సాయి, పోలగోని శ్రీకాంత్, అర్రూరి పవన్ పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన

చిట్యాల పట్టణం శివనేనిగూడేనికి వెళ్లే పాత రోడ్డులో గల శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ పునఃనిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఆదివారం దేవాలయ పునఃనిర్మాణ కార్యక్రమ ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం విడుదల చేశారు. కార్యక్రమంలో శిలివేరు శేఖర్, శిలివేరు యాదగిరి, శిలివేరు క్రిష్ణ, శిలివేరు నర్సింహ పాల్గొన్నారు.

30న సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ


మాట్లాడుతున్న లొడంగి శ్రవణ్‌కుమార్

చిట్యాల: సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 30న నల్లగొండలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 26న గ్రామాల్లో పార్టీ పతాకాలను ఎగురవేయాలన్నారు. సమావేశంలో గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి అక్బర్, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య, నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా లక్ష్మయ్య, ఏర్పుల రాములు, జిల్లా యాదయ్య, బొబ్బల శంకర్‌రెడ్డి, సీమ అంజయ్య, అశోక్, శివ, వెంకటేశం పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నకిరేకల్ : తమతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అకాల మరణంతో అతని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన నక్క సురేష్ మూడేళ్ల క్రితం కరోనాతో మృతిచెందాడు. దీంతో అతని కుటుంబం ఇంటిపెద్ద దిక్కును కోల్పోయింది. అతనికి భార్య సైదమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో 2004–2005 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నారు. తమవంతు సహాయంగా రూ.36,500 ఆదివారం సురేష్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మురళీ, చనగాని రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


సురేష్ సతీమణికి నగదు అందజేస్తున్న స్నేహితులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి చిత్రంలో వైస్ చైర్మన్ రమేశ్, గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ టౌన్‌: తొగట వీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ సంఘం భవన్‌లో ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్లు జూలియన్, మరియన్న పూజాబలి సమర్పించి మాట్లాడారు. ఏసుక్రీస్తు నేర్పిన శాంతి మార్గంలో నడిచి సమాజ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మారగోని గణేష్, మాతంగి సత్యనారాయణ, సంఘ గౌరవ అధ్యక్షుడు పసల శౌరయ్య, పామిశెట్టి నూర్దురాజు, పసల బాలశౌరి, చిన్న బత్తిని ప్రకాష్, మాదాసు ప్రేమ్‌కుమార్, చిన్నయ్య, బాలస్వామి, అమల్ రాజ్, రాజు ఆనంద్ పాల్గొన్నారు.

రేపు జీపీ కార్మికుల 'చలో హైదరాబాద్'

నల్లగొండ టౌన్‌: గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ తెలిపారు.ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన పంచాయతీ కార్మికుల జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, అర్హత కలిగిన కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య, సత్యనారాయణ, పొన్న అంజయ్య, సర్వయ్య, ఎర్ర అరుణ, లింగయ్య, మంగారెడ్డి, నరసయ్య, జానయ్య, రామలింగయ్య, ఎండి జహీర్, చంద్రయ్య, అనుక్, బాలమ్మ మంజుల, సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు


మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

నల్లగొండ టౌన్‌: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను బీజేపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం నల్లగొండలో ఆ సంఘం నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు తినిపించుకుని, బాణసంచా కాల్చారు. బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మిర్యాల యాదగిరి, దుడుకు లక్ష్మీనారాయణ, అల్లివేణు యాదవ్, జేరిపోతుల రమేష్ గౌడ్, మునాస ప్రసన్నకుమార్, గుండు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, బక్కతట్ల వెంకన్న యాదవ్, పుట్ట వెంకన్న గౌడ్ , వీరమల్లు నాగరాజుగౌడ్, యాదగిరి, వల్ల కీర్తి శ్రీనివాస్, కుకుడాల ఏడుకొండలు, హలో చంద్రయ్య, చిట్టిమల్ల దశరథ, సిరబోయిన వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర కార్యదర్శిగా లచ్చిరాం



నల్లగొండ: నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం దామెర భీమనపల్లిలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉదావత్ లచ్చిరాం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) రాష్ట్ర కార్యదర్శిగా ఆదివారం నియామకం అయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు జి.స్థిత ప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కె.శ్రీకాంత్, తదితరులకు లచ్చిరాం ధన్యవాదాలు తెలిపారు. లచ్చిరాం 2022లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఆయన నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ


పూజలు చేస్తున్న కాలనీవాసులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మున్సిపాలిటీ 1వ వార్డు పరిధిలోని వినాయక హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. వేద మంత్రాలు, మంత్రోచ్ఛరణల మధ్య పసుపు, కుంకుమ, నవధాన్యాలను పోసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మద్ది కేశవరెడ్డి, నారబోయిన భిక్షం, మర్రు విజయ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పిన్నపురెడ్డి సత్తిరెడ్డి, నేర్మటి సూర్యనారాయణ రెడ్డి, మెందు నర్సిరెడ్డి, దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి యాదయ్య, కదిరే శ్రీశైలం, పాలకూరి వెంకటేశం, పల్నాటి శేఖర్ రెడ్డి, ఏమిరెడ్డి రవీందర్ రెడ్డి, దాసిరెడ్డి నవీన్ రెడ్డి, కోయగుర శ్రవణ్ రెడ్డి, సుంకిరెడ్డి నరసింహారెడ్డి, కళ్లెం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మండల పూజా మహోత్సవం


నల్లగొండలోని అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన మండల పూజకు హాజరైన భక్తులు, స్వాములు


పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అయ్యప్ప స్వాములు

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని రామగిరిలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం మండల పూజా మహోత్సం ఘనంగా జరిగింది. రెండు రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాల్లో అభిషేకాలు, యజ్ఞాలు విశేషంగా నిర్వహించారు. మహిళా భక్తులు స్వాములకు అన్న వితరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొలనుపాక రవికుమార్ మాట్లాడుతూ అన్నదానానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకరించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, అనిల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొలనుపాక రవికుమార్, ప్రధాన గురు స్వామి నోముల శ్యామ్, కలిశం అశోక్, బండారి వెంకన్న, అల్లివేణు, బొడ్డు శంకర్, బోయపల్లి లక్ష్మణ్‌గౌడ్, కలగొని కొండల్, బూరుగుబాల మల్లయ్య, మేడం విశ్వప్రసాద్, రాచకొండ చందు, విగ్నేశ్వర్‌రెడ్డి, బంగారు వెంకటేశ్వర్లు, సుధాకర్, చంద్రమోహన్, భిక్షం పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

నల్లగొండ టౌన్‌: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక దీక్షలు ఆదివారం ఆరో రోజుకు చేరుకున్నాయి. సమగ్ర శిక్షా ఉద్యోగులు కళ్లకు గంతలు కట్టుకుని మౌనంగా నిరసన తెలిపారు. సంఘం నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, క్రాంతికుమార్, కంచర్ల మహేందర్, డి.నీలాంబరి, కొండ చంద్రశేఖర్, గుమ్మల మంజులారెడ్డి, సావిత్రి, పుష్పలత, సాయిల్, వెంకట్, జి.వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్యలు పాల్గొన్నారు. ఈ నిరసనకు అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నల్లగొండ టౌన్‌: గ్రూప్ 2 పరీక్షల సందర్భంగా ఆదివారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నల్లగొండలో అభ్యర్థులకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులకు పరీక్ష కేంద్రాల వివరాలు తెలియజేసేందుకే డెస్క్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కర్లపూడి రాము,బండ మహేష్, బోగారి సుకుమార్, అనిల్ సాయి పాల్గొన్నారు.

ఇద్దరు మెడికోలకు ఆర్థికసాయం అందజేత


చెక్కులు అందజేస్తున్న కిశోర్‌కుమార్

నల్లగొండ: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఇద్దరు మెడికల్ విద్యార్థులకు ఆదివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేతుల మీదుగా ఆశాజ్యోతి ఫౌండేషన్ న్యూజెర్సీ సభ్యులు ఆర్థికసాయం అందజేశారు. సోమవారం కిశోర్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఆయన మిత్రులు ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు దాట్ల చందన, ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యకు ఇబ్బందులు పడుతున్న కొండమల్లేపల్లికి చెందిన మెడికల్ విద్యార్థిని అందుగుల ప్రవళికకు రూ.1.30లక్షలు, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామ మెడికల్ విద్యార్థి తలకొప్పుల వంశీకి రూ.23 వేల విలువ గల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మాడుగుల గణేష్, పదాల సతీష్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

మునుగోడు: మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు కట్ట లింగస్వామి ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం నాయకులతో కలిసి ఆదివారం ఆయన ఆ గ్రామంలో పర్యటించి సమస్యలు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపావడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. అదే విధంగా వెల్మకన్నె గ్రామం వరకు బీటీ రోడ్డు, వీధుల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి పగిళ్ల మధు, నాయకులు ఐతగోని యాదయ్య, బొందు పెద్ద అంజయ్య, నారగోని సైదులు, లింగయ్య, కట్ట వెంకన్న, పవన్, దినేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ గాయత్రి హోమం


పూజలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి: మండల పరిధి మాండ్రలోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ గాయత్రి హోమాన్ని ఆదివారం మాలధారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిద్ధాంతి బేరోజు సత్యనారయణశాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకుడు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, శశిధర్‌శర్మ, ఉత్తరపల్లి మణికంఠచార్యులు, మూసోజు నవీన్‌శర్మ, విక్రమ్‌శర్మ, అర్చక బృందం ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, దీక్షాకంకణం, చందన అలంకరణ, హనుమద్గాయత్రియజ్ఞం పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లెబోయిన వెంకటేశ్వర్లు, గురిజ వీరస్వామి, రాములు, మల్లెబోయిన శంకర్, లాలు ప్రసాద్, సత్తయ్య, తరాల మహేష్, గుండె లోకేష్, కిరణ్, చేతరాజు సత్తయ్య ఉన్నారు.

నార్కట్‌పల్లిలో..

నల్లగొండలోని ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యులు ఆదివారం గాయత్రి హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చింతహరిప్రసాద్, కొత్తపల్లి రాములు, మలుగురి యాదగిరి, పోలోజు శ్రీను, ఉదయ్, ఆలయ వ్యవస్థాపకుడు పెండోట సోము, బ్రహ్మచారి, శ్రీనివాసచారి, సత్యనారయణ ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కేతేపల్లి : భీమారంలో నాటి ఉపాధ్యాయ బృందంతో పూర్వ విద్యార్థులు


చిట్యాల: నేరడలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కేతేపల్లి: మండలంలోని భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో పదో తరగతి చదవిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో కలుసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత సమ్మేళనమైన వీరు ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు.అనంతరం పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుని ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో బడుగుల చంద్రశేఖర్, గ్యార సైదలింగం, వినయ్‌సాగర్,జి.బాలరాజు, గోపికృష్ణ, సువర్ణ పాల్గొన్నారు.

నేరడలో..

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల 2005–06 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనమయ్యారు. చిన్ననాటి తరగతి గది జ్ఞాపకాలను ఒకరితో మరొకరు పంచుకున్నారు. ఆనంతరం తమకు చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, పరిపూర్ణ, గోపి, గోపాలక్రిష్ణ, హరీష్, బద్రి, ఉదయ్, సుచరిత, శోభ పాల్గొన్నారు.